ప్రజాశక్తి

శుక్రవారం 27 జూన్ 2025 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

జాతీయ సమ్మెను జయప్రదం చేయాలి

ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్



మాట్లాడుతున్న కె. ధనలక్ష్మి

జులై 9న నిర్వహిస్తున్న జాతీయ సమ్మెలో ఆశా వర్కర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధనలక్ష్మి తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గ ఆశా వర్కర్స్ యూనియన్ విస్తతస్థాయి యూనియన్ నాయకురాలు జి. విశ్రాంతమ్మ అధ్యక్షతన స్థానిక విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లోని 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ మార్పు చేసినట్లు తెలిపారు. దీని వల్ల కార్మికుల హక్కులను హరించి పోతాయని తెలిపారు. పెట్టు బడిదారులకు కార్మికులను బానిసలుగా చేసే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలన్నారు.నెలవారీ కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కూటమీ ప్రభుత్వం స్కీం వర్కర్లకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఐ.రాఘవమ్మ మాట్లాడుతూ ఆశా వర్కర్ల పోరాట ఫలితంగా గత ప్రభుత్వం కొన్ని ఒప్పందాలకు అంగీకారం తెలిపినట్లు గుర్తుచేశారు. ఆశా వర్కర్లకు పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి.ఆవులయ్య, ఎస్కె.అన్వర్ ,డి తామస్ ,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు నూర్జహాన్, సరోజ, సంతోషి, జైనాబి, కుమారి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వాయిదాల 'వెలిగొండ'

- మళ్లీ ఏడాది గడువు పెట్టిన మంత్రి నిమ్మల
- గతేడాది ప్రాజెక్టు సందర్శనలోనూ ఇదే మాట
- నిధుల కేటాయింపు లేకుండా పనుల పూర్తి సాధ్యమా?



వెలిగొండప్రాజెక్టు రెండో సొరంగం

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

వెలిగొండ ప్రాజెక్టును 2026లో పూర్తిచేస్తాం. ఒంగోలు వచ్చిన సందర్భంగా ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు తాజాగా చేసిన ప్రకటన ఇదీ. గతేడాది వెలిగొండ ప్రాజెక్టును జిల్లాకు చెందిన మంత్రులతో కలిసి ఆయన సందర్శించారు. అపుడూ ఇదే మాట. ఏడాదిలో వెలిగొండను పూర్తిచేస్తామని చెప్పారు. ఏడాది గడిచిపోయింది. కూటమి పాలన రెండో ఏడాదిలోకి అడుగుపెట్టింది. జిల్లాలో కీలకమైన సాగునీటి ప్రాజెక్టు విషయంలో మంత్రి మాట ఆచరణలో సాధ్యం కాలేదు. మళ్లీ వాయిదా పడింది. పూర్తిచేసే గడువు తేదీలు పదేళ్లుగా ఇదే తంతు నడుస్తోంది. 2014-19 మధ్య జిల్లాకు వచ్చినపుడల్లా సిఎంగా ఉన్న చంద్రబాబు ఇదే మాట చెబుతూ ఐదేళ్లు గడిపారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ కూడా ఐదేళ్లు ఇదే మాట చెబుతూ ఆఖరిలో అంటే ఎన్నికల ముందు పనులు కాకుండానే సొరంగాల ప్రారంభోత్సవం పేరుతో ప్రాజెక్టునే జాతికి అంకితం చేశారు. రైతులకు నీళ్లిచ్చారా? అంటే ఏమీలేదు. నిర్వాసితుల సమస్యలూ వీడలేదు. వారికి ప్యాకేజీలు ఇంతవరకూ అందలేదు. ప్యాకేజీల కోసం వెయ్యికోట్లు వరకూ కావాల్సి ఉంది. ఇక పనుల విషయం చెప్పాల్సిన అవసరం లేదు. రెండు సొరంగాల్లో పనులు అసంపూర్తిగా ఉన్నాయి.లైనింగ్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. మొదటిసొరంగం పూర్తయింది. రెండో సొరంగంలో తవ్విన రాళ్లు మట్టిని మొదటి సొరంగంలో పోశారు. దీన్ని తొలగించాల్సి ఉంది. కాలువలు అస్థవ్యస్థంగా మారాయి. సొరంగాల నుంచి రిజర్వాయర్‌కు నీటిని చేర్చే కాలువ కూడా దెబ్బతింది. హెడ్‌రెగ్యులేటరీ పనులు పూర్తికావాల్సి ఉంది. జరగాల్సిన పనులు చాలా ఉన్నప్పటికీ ఏడాదిగా దానిపై తాత్సారమే నడిచింది. యుద్ధ ప్రాతిపదికన పనులు జరగలేదు. ఎటూ దాన్ని ప్రారంభించారనే భావనలో ఉన్నారా? ఏమిటనేదీ చూడాలి. ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం కూడా రూ.10 వేల కోట్లకు చేరింది. ఇప్పటి వరకూ రూ.6వేల కోట్లకుపైగా ఖర్చు చేశారు. ఇంకా 40 శాతం నిధులు విడుదల చేయాలి. పునరావాసం, ప్యాకేజీల కోసమే వెయ్యి కోట్లకుపైగా తక్షణం నిధులు కావాల్సి ▶ 2లో

పార్టీ అభివృద్ధికి నిబద్ధతతో పనిచేయండి

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ▶ 3లో

ఇంకొల్లులో పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభించాలి

రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.కృష్ణయ్య ▶ 4లో

కలుషిత నీటితో పొంచిఉన్న ప్రమాదం

▶ 7లో

మత్తుపదార్థాలకు బానిసలై

భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు

- ఎస్‌పి ఎఆర్.దామోదర్
- యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్



మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

యువత మత్తుపదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దని ఎస్‌పి ఎఆర్. దామోదర్ తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఒంగోలు పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని, డ్రగ్స్ రహిత జిల్లాగా ప్రకాశంను తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం. అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. 'నషాముక్తభారత్‌అభియాన్' కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం, వాటి దుష్ప్రభావాలపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ పెద్దఎత్తున ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాను కూడా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ ▶ 2లో

వాయిదాల 'వెలిగొండ'

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. గత బడ్జెట్‌లో అరకొరగా నిధులు కేటాయించారు. ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమావేశంలో రూ.104 కోట్లు కేటాయిస్తూ ఆమోదం తెలిపారు. ఏడాదిలో ఈనిధులే వెలిగొండకు కేటాయించారు. ఇలా ఉంటే దీన్ని పూర్తిచేయడం సాధ్యమేనా?అంటే పాలకులే చెప్పాలి. ఏడాదిలో ఏ పనులు చేపట్టనందునే దాన్ని మళ్లీ వాయిదా వేశారు. ఎప్పటికి పూర్తవుతుందో స్పష్టత లేదు. కనీసం ముంపు గ్రామాల్లో ఎలాంటి సౌకర్యాల్లేకుండా జీవనం సాగిస్తోన్న నిర్వాసితుల గురించి కూడా పట్టించుకోవడం లేదు. వారికి ప్యాకేజీలు ఇచ్చి అక్కడ నుంచి కాలనీలకు తరలిస్తే ప్రశాంతంగా జీవనంసాగిస్తారు.అది కూడా లేదు. నిర్వాసితులు 7,321 మందిగా తేల్చారు.వీరికి రూ.889 కోట్లు ప్యాకేజీల రూపంలో సాయం చేయాల్సి ఉంది.కలెక్టర్ ప్రభుత్వానికి కూడా నివేదించారు. నిధులైతే రాలేదు. నిర్వాసితులు కూడా ఆందోళనలు చేసి విసుగెత్తిపోయారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు మార్కాపురం ప్రస్తుత ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఊరూరా తిరిగారు. పాదయాత్ర పేరుతో వెలిగొండ ఎజండాను తీసుకున్నారు. నిర్వాసితులకు అన్ని విధాలా న్యాయం చేస్తామన్నారు.గత ప్రభుత్వంపై విమర్శలు తీవ్రంగానే చేశారు.ఇపుడు ఆయన కూడా మౌనం దాల్చారు. సిఎం చంద్రబాబు మార్కాపురం పర్యటనకు వచ్చినా వెలిగొండ వ్యవహారం ప్రాధాన్యతగా లేదు. పూర్తిచేస్తామనే మాట చెప్పారు.ఆయన గతంలోనూ ఇదే చెబుతూ వచ్చారు. ఇపుడూ అదే చెప్పారు. ఇక జిల్లా కీలక నేతలూ దీనిపై అంతగా దృష్టి పెట్టలేదు. ఉమ్మడి జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నారు. కేబినెట్‌లో ప్రస్తావిస్తే ఎప్పుడో కప్పుడు కొలిక్కివచ్చే అవకాశం ఉంది. సిఎం చంద్రబాబు ఆలోచనను బట్టే మంత్రులూ మౌనంగా ఉంటున్నారు. ప్రాజెక్టును చిత్తశుద్ధితో పూర్తిచేస్తే 15 లక్షల జనాభాకు తాగునీరు, 4.30లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ లక్ష్యం కూటమి ప్రభుత్వ పాలన ముగిసేలోపు పూర్తవుతుందా?లేదా?అనేదీ సంశయనంగానే ఉంది.

మత్తుపదార్థాలకు బానిసలై

భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దు

(మొదటిపేజీ తరువాయి)

డగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వీటి వినియోగం దుష్పరిణామాలపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టడం, నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రతి జిల్లాలో 30 మందితో ఈగల్ విభాగాన్ని ఏర్పాటు చేసిందన్నారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాల్సిన యువత మాదక ద్రవ్యాల బారినపడి జీవితం నాశనం చేసుకోవద్దని సూచించారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్. విజయ్‌కుమార్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు వినియోగిస్తే ఆరోగ్యం, భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ సమాజంలో ఉత్తమ పౌరులుగా జీవించాలన్నారు. ఎస్‌పి ఎఆర్. దామోదర్ మాట్లాడుత యువత కొత్తదనం పట్ల ఆకర్షితులవుతూ ఒకసారి వాడి చూద్దామనే భావనలో ఉండి డ్రగ్స్ వినియోగం దిశగా ప్రభావితులవుతారన్నారన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి అద్దంకి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, బిఎన్ విజయకుమార్, ఎస్‌పి దామోదర్, ఎపి మాల సంక్షేమ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి. విజయకుమార్, లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చైర్మన్ షేక్ రియాజ్, జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని చిలకపాడు హైస్కూల్లో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఆ పాఠశాల ఉపాధ్యాయులు జీ రూప, బి పద్మావతి, కే గోవింద్ కుమార్, పివి రమణయ్య, ఆర్ మాచర్లలను పాఠశాలలో గురువారం జరిగిన అభినందన కార్యక్రమంలో హెచ్ఎం స్వప్నరాజు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాలలో విద్యార్థుల అభ్యున్నతికి ఆయా ఉపాధ్యాయులు చేసిన సేవలను పలువురు ఈ సందర్భంగా కొనియాడారు.

నివేశన స్థలాలపై విచారణ

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పుల్లలచెరువు మండలంలోని నరజాముల తండాలో నివసిస్తున్న సుగాలి గిరిజనులు ఇంటి నివేశన స్థలాలు, వ్యవసాయ బోర్లు కావాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాకు గతంలో దరఖాస్తు చేసుకున్నారు. దీంతో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ గురువారం నరజాముల తండాలో రెవెన్యూ, అటవీ శాఖాధికారులతో కలిసి పర్యటించారు. నరజాముల గ్రామ సరిహద్దులను పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేశారు. నరజాముల తండా గ్రామంలో రెవెన్యూ భూమి ఎంత ఉంది? అటవీ శాఖ భూమి ఎక్కడెక్కడ ఉంది అనే అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ నరజాములతండా గిరిజనుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. విచారించిన నివేదిక ఆధారంగా త్వరలోనే ఒక నిర్ణయం తీసుకొని గిరిజనులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఆయన వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, ఫీల్డ్ డైరెక్టర్ సందీప్ కృపాకర్‌తో పాటు పారెస్టు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



నట్టల నివారణ మందు పంపిణీని ప్రారంభిస్తున్న జీఎంపీఎస్ రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి

నట్టల నివారణ మందు పంపిణీ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని మైనంపాడు గ్రామంలో చలప్పాలెం పశువైద్యశాల ఆధ్వర్యంలో గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందును పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని 4000 గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చలప్పాలెం పశు వైద్యశాల జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ప్రసన్నలక్ష్మి, ఏహెచ్ఏ శైలజ తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు పలు సూచనలిస్తున్న కమిషనర్

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి-గిద్దలూరు: గిద్దలూరు పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు ప్రజలు సహకరించాలని, తమ ఇంటితో పాటు పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని, తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా పారిశుధ్య కార్మికులకు అందించాలని మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు గృహ నివాసదారులకు సూచనలు జారీ చేశారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్లను పరిశీలించి పారిశుధ్య పనుల నిర్వహణపై పారిశుధ్య కార్మికులకు మార్గనిర్దేశం చేశారు. పర్యవేక్షణలో ఆయన వెంట సచివాలయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

సర్వేలు సకాలంలో పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆకస్మిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డివిజనల్ లెవెల్ డెవలప్మెంట్ ఆఫీసర్ డి బాలునాయక్ పాల్గొని మాట్లాడుతూ త్వరితగతిన సకాలంలో పిల్లల ఆధార్ కార్డులు సర్వేలతో పాటు అన్ని సర్వేలు పూర్తి చేయాలని గ్రామ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా తల్లికి వందనం బాధిత ఇకేవైసి లేని తల్లులకు వెంటనే ఇకేవైసి చేపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి డివి రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశాలతో సరి..!

బోర్డుకే పరిమితమైన కార్యాలయం - ఏళ్లుగా తాళాలు కూడా తీయని వైనం

విస్తుగొలుపుతున్న అధికారుల తీరు - ప్రజలకు అందని మత్స్యశాఖ సేవలు



బోర్డుకే పరిమితమైన మత్స్యశాఖ కార్యాలయం

అది ఒక ప్రభుత్వ కార్యాలయం.. కానీ ఎప్పుడు చూసినా తాళాలు వేసే ఉంటుంది. తలుపులు తెరవరు.. అధికారులు ఎవరూ అక్కడికి రారు. బోర్డు చూస్తే తప్ప అది ప్రభుత్వ కార్యాలయం అని ఎవరికీ తెలియదు. ఎప్పుడో ఒక సారి జరిగే సమావేశానికి చుట్టపు చూపుగా వచ్చి వెళ్తుంటారు. ఇక్కడ కూడా ఒక ప్రభుత్వ కార్యాలయం ఉందా? అని స్థానికులు ఆశ్చర్యపోయే పరిస్థితి. ఇది కనిగిరిలోని మత్స్యశాఖ కార్యాలయం దుస్థితి.

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి రెవిన్యూ డివిజన్ కేంద్రంలో మత్స్యశాఖ కార్యాలయ అధికారుల తీరుకు ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా ప్రతినిధి నిరం తరం శ్రమిస్తుండగా అందుకు భిన్నంగా అధికారులు తీరు ఉండటం పట్ల ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రజాప్రతినిధుల పాలన తీరుకు అనుగుణంగా అధికార యంత్రాంగం పనిచేయాల్సి ఉండగా ఇవేం మాకు పట్టవు అన్న తీరులో అధికారులు వ్యవరిస్తున్నారు. కనిగిరి రెవిన్యూ డివిజన్ కేంద్రంలో మత్స్య శాఖ అధికారుల తీరే ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది.

తలుపులు తెరవరు.. సేవలు అందించరు..

కనిగిరి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా క్లబ్ రోడ్డులో మిద్దెపైన ఎన్నో ఏళ్ల క్రితం ఒక చిన్న రేకుల గదిలో మత్స్య శాఖ కార్యాలయం ఏర్పాటు చేశారు. అయితే ఈ కార్యాలయం తలుపులు మాత్రం ఎప్పుడూ మూసి ఉండడం ప్రత్యేకతగా చెప్పవచ్చు. ఈ కార్యాలయానికి అధికారి ఎవరో? సిబ్బంది ఎంతమంది ఉన్నారు? వంటి విషయాలు ఎవరికీ తెలియని పరిస్థితి ఇక్కడ నెలకొని ఉంది. దీంతో మత్స్య శాఖ కార్యాలయం బోర్డుకే పరిమితమైంది. ప్రత్యేకంగా మిద్దె వైపు చూస్తేనే ఈ బోర్డు కనిపిస్తుంది. లేకపోతే కనిపించదు. ఇక్కడ కార్యాలయం ఉందని కూడా ఎవరికీ తెలియకపోవడం విశేషం.

సమావేశాల్లో మాత్రమే అధికారుల దర్శనం

కార్యాలయంలో అందుబాటులో ఉండి మత్స్యకారులకు సేవలు అందించాల్సిన మత్స్యశాఖ అధికారులు కార్యాలయంలో ఉండరు. సేవలు అందించరనేది జగమెరిగిన సత్యం. ఎప్పుడో ఒక మారు చుట్టపు చూపుగా మండల సర్వసభ్య సమావేశానికి మాత్రమే హాజరై ప్రజా ప్రతినిధులకు దర్శనమిస్తారు. ఆ తరువాత ఇక వారి జాడ ఉండదు. అసలు మత్స్య శాఖ ఒకటి కనిగిరిలో ఉందని తెలియని దుస్థితి కలిగేలా అధికారులు వ్యవహరించడం దురదృష్టకరం.



సమావేశంలో అధికారిని నిలదీస్తున్న ప్రజాప్రతినిధులు

కొద్ది రోజుల క్రితం జరిగిన కనిగిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఈ శాఖ నుంచి ఒక అధికారి హాజరు కాగా చెరువుల సమస్యలపై ప్రజాప్రతినిధులు ధ్వజమెత్తారు. చెరువులు దెబ్బతిని ఉన్నాయని, చేపల పెంపకం, పట్టుకోవటం అంతా అస్తవ్యస్తంగా జరుగుతోందని మీరు ఏం చేస్తున్నారంటూ నిలదీశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు మత్స్యశాఖ అధికారులు కార్యాలయంలో అందుబాటులో ఉండేలా మత్స్యకారులకు సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

వినతులు స్వీకరించిన మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు



వినతులు స్వీకరిస్తున్న మంత్రి స్వామి

మండలంలోని తూర్పు నాయుడుపాలెంలో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రజల నుంచి గురువారం వినతులు స్వీకరించారు. అర్జీల రూపంలో వచ్చిన వినతులను పరిష్కరిస్తానని ప్రజలకు మంత్రి హామీనిచ్చారు. అనంతరం సంబంధిత శాఖలకు అర్జీలను పంపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

అంగన్‌వాడీలకు 'తల్లికి వందనం' అమలు చేయాలి

ప్రజాశక్తి-సీఎస్‌పురం రూరల్



మాట్లాడుతున్న మాలకొండయ్య

అంగన్వాడీలకు తల్లికి వందన పథకం అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు రాయల మాల కొండయ్య డిమాండ్ చేశారు. స్థానిక వడ్డె పాలెం అంగన్వాడి కేంద్రంలో గురువారం కేతనబోయిన పెద్దక్క అధ్యక్షతన సిఐటియు మండల సన్నాహక సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధికార సర్వేలో నమోదు చేసిన ప్రభుత్వ ఉద్యోగికి రూ.12 వేలు జీతం అనే అంశాన్ని అంగన్వాడీలకు మినహాయింపు ఇవ్వాలన్నారు. 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, వివోఏ, విఆర్ఏ, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాఠశాల ఆయాలు, గ్రీన్ కార్మికులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. మండల సిఐటియు గౌరవ అధ్యక్షులు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ 29 ఉన్న కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్స్ గా పెట్టారని అవి వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణమ్మ, అనురాధ, వెంకట లక్ష్మి, భాగ్యలక్ష్మి, మాధవి ఆశ వర్కర్లు మెహరిన్నిసా, జ్యోతి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి నిబద్ధతతో పనిచేయండి

నగర కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పార్టీలో పదవులు పొందిన వారు నిబద్ధతతో పనిచేయాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు సూచించారు. స్థానిక గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఒంగోలు నగర కమిటీ, నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షుల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో పార్టీ కోసం పోరాడిన వారు, కష్టపడిన వారందరికీ కమిటీల్లో న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీకోసం కష్టపడిన వారు ఎక్కువ మందికి ప్రభుత్వ పదవులు వచ్చేలా ప్రయత్నం చేస్తున్నానన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేదని వైసిపి నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలకు కట్టుబడి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పరిపాలను కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు ఇనకుండ సుబ్రహ్మణ్యం, దాసరి రాజా మాస్టర్, ఎం.వెంకటేశ్వర్లు, కాకర్ల కోటయ్య, రా పర్ల జగ్గారావు, టిడిపి సీనియర్ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, వై.శశికాంత్ భూషణ్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్యాగులు, విద్యా సామగ్రి అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి



సామగ్రి అందజేస్తున్న దాతలు

మండలంలోని మువ్వా వారిపాలెం పంచాయతీ పరిధిలోని మూడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు అప్పనబోయిన శ్రీనివాసరావు బ్యాగులు, నోటు పుస్తకాలు, విద్యా సామాగ్రి అందజేశారు. గురువారం గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హెచ్ఎం పుట్ట శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంఈఓలు డివిఎల్ నరసింహారావు, కే శివాజీలు పాల్గొని మాట్లాడుతూ బడి బయట పిల్లలు బడిలో చేరే విధంగా గ్రామస్తులు సహకరించాలని కోరారు. సర్పంచ్ బొడ్డు రవి, బొడ్డు కోటేశ్వరరావు, పూసపాటి వెంకట్రావులు మాట్లాడుతూ అప్పనబోయిన శ్రీనివాసరావు ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి విద్యార్థులకు విద్యాసామాగ్రి బ్యాగులు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పర్వతం భాస్కర్, పులిమి రమణయ్య, శంకర్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ బక్క సుధీర్, కుంచాల రాంబాబు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-పిసీపల్లి



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

మండలంలోని పెద అలవలపాడు ఉన్నత పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు ట్రిబుల్ ఐటీకి ఎంపికైనట్లు హెచ్ఎం సిహెచ్ సుబ్రమణ్యం తెలిపారు. రేగుల నాగేశ్వరి, గోనుగుంట్ల గీతిక, సిహెచ్ రిషి కుమార్, వి.సంజీవ్‌లు సీట్లు సాధించారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీడీ నరేష్ , ఉపాధ్యాయులు అభినందించారు.

వైసిపి రాష్ట్ర ఆర్‌టిఐ కార్యదర్శిగా మొగిలి శెట్టి

ప్రజాశక్తి-చీమకుర్తి



వైసీపీ రాష్ట్ర ఆర్‌టిఐ కార్యదర్శిగా చీమకుర్తి పట్టణ వైసీపీ యువత అధ్యక్షుడు మొగిలి శెట్టి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం పార్టీ కార్యాలయం నుంచి ఆదేశాలు అందాయి. మొగిలి శెట్టి వెంకటేశ్వర్లు వైసీపీ ఆవిర్భావం నుంచి నిబద్ధత కల కార్యకర్తగా పనిచేసి మన్ననలు పొందారు. పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర వైసీపీ ఆర్‌టిఐ కార్యదర్శిగా అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేరుగ నాగార్జునలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా కృషి చేస్తానని, రాబోయే ఎన్నికలలో పార్టీ గెలుపుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు.

త్వరలో 'మొగిలిగుండాల రిజర్వాయర్ పూర్తి

నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



మాట్లాడుతున్న గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-తాళ్లూరు

మండలంలోని మొగిలిగుండాల రిజర్వాయర్ పనుల పురోగతిని దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో పట్టించుకోకుండా గాలికి వదిలేసిందన్నారు. తిరిగి మన కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు కోట్ల నిధులతో పనులు చేపట్టినట్టు తెలిపారు. దాదాపు ఈ ప్రాజెక్టు పనులు 90 శాతం వరకు పూర్తయ్యాయన్నారు. త్వరలో తాళ్లూరు ప్రాంతానికి మొగిలిగుండాల ప్రాజెక్టు అందించడం జరుగుతుందన్నారు. తాళ్లూరు మండలం, గుంటిగంగా భవాని అమ్మవారి దేవస్థానంలో నిర్మితమవుతున్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనుల పురోగతిని ఆమె పరిశీలించారు. మంత్రులు బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, ఎంపీ మాగుంట సహకారంతో దర్శిని నియోజకవర్గంలో అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత సాగర్, ఇరిగేషన్ ఇఇ సుబ్బారావు, విద్యుత్‌శాఖ ఇఇ శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, ఎడి రవికుమార్, ఎఇ రామకృష్ణారెడ్డి, దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, తాళ్లూరు మండల టిడిపి అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ తండ్రికి పరామర్శ

తాళ్లూరు మండలంలోని శివరాంపురంలో టిడిపి నాయకులు మాజీ ఎంపీటీసీ గాడిపత్రి లక్ష్మీనారాయణ తండ్రిని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత సాగర్‌లు గురువారం పరామర్శించారు. మండల పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర్‌రెడ్డి, మండలంలోని టిడిపి నాయకులు ఉన్నారు.

వాణిజ్య సదుపాయాలు పెంచండి: సత్య

ప్రజాశక్తి-టంగుటూరు



సత్యని సత్కరిస్తున్న యువరాజ్

విజయవాడలోని నోవా హెూటల్‌లో ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టేక్ హెూల్డర్స్ కన్సల్టేషన్ సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి యువరాజ్ దామచర్ల సత్యాని శాలువా కప్పి సత్కరించారు. ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వాటాదారులు, భాగస్వామ్య పక్షాలను ఉద్దేశించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు పాల్గొన్న మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ జెడ్ శివప్రసాద్, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి యువరాజ్, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఇంకొల్లులో పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభించాలి

- 30న నిరసన
- రోజుకు వెయ్యి బేళ్లు కొనుగోలు చేయాలి
- షరతులు, నిబంధనల పేరుతో ఇబ్బంది పెట్టొద్దు
- రైతు సంఘం రాష్ట్రకార్యదర్శి కృష్ణయ్య డిమాండ్

ప్రజాశక్తి - ఇంకొల్లు

మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఇంకొల్లులో ప్రారంభించి వెంటనే పొగాకు కొనుగోలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలేటి కృష్ణయ్య డిమాండ్ చేశారు. పొగాకు రైతులు, కౌలు రైతులతో స్థానిక మాదాల అంజయ్య భవనం నందు గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పొగాకు రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు గమనించినప్పటికీ ఇంతవరకు పొగాకు కొనుగోలు కేంద్రం ఇంకొల్లులో ప్రారంభించలేదని అన్నారు. నాలుగు నెలల నుండి పొగాకు కొనుగోలు చేయాలని అనేకసార్లు ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగిన ఈనెల 7న పర్చూరు మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారని అన్నారు. దీంతో రైతులు తమ పొగాకు కొనుగోలు జరుగుతుందని సంబరపడ్డారని, కానీ రోజుకి 150 నుండి 200 బిల్లు కొనుగోలు చేస్తున్నారని, ఇలా ఆలస్యంగా ఒక కేంద్రంలో కొనుగోలు చేస్తే నియోజకవర్గంలో ఉన్న పొగాకు మొత్తం దెబ్బతింటుందని అన్నారు. కనీసం ప్రతిరోజు 1000 బేళ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అందుకు తగ్గ ఏర్పాట్లు మార్కెట్ యార్డుల్లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం చేయాలని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి, శాసన సభ్యులు సాంబశివరావు మార్క్‌ఫెడ్ అధికారులు ప్రకటించినట్లుగా ఇంకొల్లులో వెంటనే కొనుగోలు కేంద్రం తెరవాలని కోరారు. ఈపాటికే రైతుల వద్ద ఉన్న పొగాకు కొనుగోలు విషయంలో మీనమేశాలు లెక్కిస్తూ జాప్యం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ముందస్తు అంచిన వేయకుండా పొగాకు రైతులను గాలికి వదిలేసిందని అన్నారు. దీంతో ఇప్పటికే పొగాకు పంట సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఆలస్యంగాలైన కొనుగోలు ప్రారంభించిన దానికి ప్రణాళిక ప్రకారం త్వరగా రైతుల వద్ద పొగాకు కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. నిమ్మకు నీరెత్తినట్లు కొనుగోళ్లు ఆరంభించిన ఒకటి రెండు కేంద్రాల్లో పలు సాకులు చెబుతూ జాప్యం చేస్తూ నిదానంగా కొనుగోలు చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. గ్రామాల్లో రైతులు వద్ద ఉన్న పొగాకు వర్షాలకు తడుస్తూ, ఎండకు ఎండుతూ రంగు మారిపోతుందని పేర్కొన్నారు. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఇంకొల్లులో కేంద్రాన్ని ప్రారంభించి రైతులు ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఇప్పటికి రాష్ట్రంలో ఐదు మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. ఆయా కుటుంబాలు వీధిన పడ్డాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే రైతుల ఇబ్బందులు గమనించి కొనుగోలు కేంద్రాలని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఇంకొల్లులో కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని కోరుతూ ఈ నెల 30న ఇంకొల్లులో నిరసన చేపడతారని తెలిపారు. పొగాకు మూడు గ్రేడులుగా కొనాలని, రోజుకి 1000 చెక్కులు కొనాలని, ఈపాటికి వ్యవసాయ శాఖ అధికారులు తీసిన పొగాకు లెక్కల ప్రాతిపదికన కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నార్నె సింగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి, తలపనేని రామారావు, కందిమల్ల రామ కోటేశ్వరరావు, అన్నం ఆదెయ్య, బండి సాంబయ్య, బాచిన కోటేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య, నలతోటి భాను ప్రసాదు, సిపిఎం నాయకులు నాగండ్ల వెంకట్రావు, రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న వలేటి కృష్ణయ్య

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఎమర్జెన్సీ విధించి జూన్ 25 నాటికి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో భత్తులు హనుమంతరావు అధ్యక్షతన సమావేశం గురువారం నిర్వహించారు. కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న కాలంలో జూన్ 25న అర్ధరాత్రి ఎమర్జెన్సీ ప్రకటించిందని తెలిపారు. అప్పట్లో ప్రభుత్వంపై విమర్శించిన వారిని లక్ష మందిపైగా జైళ్లలో పెట్టిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. పత్రికా స్వేచ్ఛ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే నిర్బంధం విధించి జైల్లో పెట్టిందని అన్నారు. ఆ రోజుల్లో కోటి మందికిపైగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్బంధంగా చేసిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం గత 11ఏళ్లలో ఎమర్జెన్సీ తలపించే విధంగా చేస్తుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకుండా చేసిందని అన్నారు. 11ఏళ్లలో లక్ష మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. కార్యక్రమంలో వి కృష్ణమూర్తి, పి నాగేశ్వరరావు, మోహనరావు, సాంబశివరావు, సూరిబాబు, సుబ్బారావు, రాంబాబు, నాగేశ్వరరావు, కె రామకోటేశ్వరావు పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న అధికారులు, ఆర్‌డిఒ

బాల్య వివాహాలను అరికట్టాలి

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని గవినివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తోటవారిపాలెం ఐసీడియస్ సెక్టార్ పరిధిలోని కిశోర వికాసం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ శ్రీనివాసరావు మాట్లాడారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రజలందరూ బాధ్యతను కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు బాల్య వివాహాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే ఉపాధ్యాయులకు సమాచారం అందించాలని అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడం కోసం కష్టపడి చదవాలని అన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్యామల పాల్గొన్నారు.


నాయకత్వానికి ఎన్నికైన విద్యార్థులను అభినందిస్తున్న సిఐ

నాయకత్వం ఆదర్శంగా ఉండాలి

ప్రజాశక్తి - చీరాల


విద్యార్థి నాయకత్వాన్ని పొందిన విద్యార్థులందరూ ఇతర విద్యార్థులకు ఆదర్శంగా ఉంటూ క్రమశిక్షణ, నైతిక విలువలు, సేవా దృక్పథంతో ఉండి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సీఐ నాగభూషణం అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జరిగిన విద్యార్థి ప్రతినిధుల ఎంపిక కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జీనా జివిఆర్ ఆధ్వర్యంలో కరస్పాండెంట్ సిస్టర్ ట్రిసా పర్యవేక్షణలో జరిగిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని అన్నారు. నాయకత్వ బాధ్యతల్లోకి వచ్చిన విద్యార్థులు అన్ని రంగాల్లో ఆదర్శంగా ఉండాలని అన్నారు. విద్యార్థి నాయకత్వానికి ఎన్నికైన స్కూల్ పిపుల్ లీడర్ కె అశ్రీత్ రాంసేయ్, ఎఎస్పిఎల్ మహాలక్ష్మి, నాలుగు గ్రూపుల కెప్టెన్స్, వైస్ కెప్టెన్లను అభిందించారు. ఎన్నికైన విద్యార్థి నాయకులతో బాధ్యతల స్వీకరణ, ప్రమాణ స్వీకారం చేయించారు. విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, గీతాలాపన, డ్యాన్స్ అలరించింది.

ఐఎల్‌టిడి బదిలీల్లో క్లాస్ బి వర్కర్స్‌గా గుర్తింపు

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఐఎల్టీడీ కంపెనీ వద్ద ఎపి ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్టీడీ కంపెనీ వర్కర్స్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం గేటు మీటింగు నిర్వహించారు. సమావేశానికి బోయిన పోతురాజు అధ్యక్షత వహించారు. సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ కంపెనీలో ఇటీవల ప్రారంభమైన లైన్2లో బదిలీ వర్కర్లుగా కాకుండా యాజమాన్యం పనిలోకి తీసుకోవడంతో వారు తక్కువ జీతాలతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా పిఐటియు ఫెడరేషన్ దశలవారీగా పోరాటం చేసి లేబర్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో యాజమాన్యంతో ఉమ్మడి సమావేశం ఏర్పాటు కావడంతో బదిలీలను క్లాస్-బి వర్కర్లుగా గుర్తించేందుకు యాజమాన్యం అంగీకరించిందని పేర్కొన్నారు. ఇది సిఐటియు పోరాట విజయమేనని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు యాజమాన్యం తరపున పాల్గొన్న టిఎ పవన్ కుమార్ త్వరలో బదిలీ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. చీరాల బ్రాంచ్ కార్యదర్శి కె నీలాంబరం మాట్లాడుతూ యూనియన్ విచ్ఛిన్నం చేయాలనుకునే వారి కల్లబొల్లి మాటల్ని కార్మికులు నమ్మడం లేదని అన్నారు. ఫెడరేషన్‌ను వీడిన వారికి మళ్లీ అవకాశం ఇవ్వలేదని స్పష్టం చేశారు. జులై 9న జరిగే దేశవ్యాప్తంగా సమ్మె విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు ఎం వసంతరావు, రాష్ట్ర కోశాధికారి పి కాలేషా, నక్కల శివనాగరాజు, కొండ్రు ఎలీషా, భాస్కర్, తిరుమలరావు, రతన్ రాజు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గోసాల సుధాకర్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - అద్దంకి

జూలై 9న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు అన్నారు. స్థానిక సుందరయ్య భవన్లో దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రిక ఆవిష్కరించారు. అంగన్వాడీ కార్యకర్తలు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పెట్టుబడుదారులు, కార్పొరేట్ ప్రయోజనాల కోసమే పని చేస్తుందన్నారు. పని గంటలు 8గంటల నుండి 10 గంటలకు పెంచడం దుర్మార్గపు చర్యని అన్నారు. కార్మిక చట్టాల రద్దుకు నిరసనగా దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, పి తిరుపతిరెడ్డి, కోటేశ్వరరావు, పి ఆదాం పాల్గొన్నారు.

పాడి రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బాపట్ల

రైతులు వ్యవసాయంతో పాటు పాడి పశువులను పరిరక్షించి పాడి పరిశ్రమ ద్వారా అదనపు ఆదాయం ఆర్జించవచ్చని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు రాయితీపై పశువుల దాణా పంపిణీలో ఆయన రైతులకు దాణా పంపిణీ చేశారు. బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల రైతులకు పశువుల దాణా రాయితీపై అందజేస్తున్నట్లు తెలిపారు. మేకలు, గొర్రెల పెంపకం దారులను ప్రోత్సహించేందుకు మూగజీవాలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తుగా అవసరమైన మందులు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు బి వేణుగోపాల్, ఎడి వి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు గొలపల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



రైతుకు పశువుల దాణా అందిస్తున్న ఎమ్మెల్యే వేగేశన



తోపుడు బండ్లు పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

తోపుడు బండ్లు బహూకరణ

ప్రజాశక్తి - పర్చూరు

రోటరీ క్లబ్ చార్టర్ డే సందర్భంగా పండరీపురం, హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్ ఆర్థిక సహాయంతో సంయుక్తంగా మూడు తోపుడుబండ్లను చేతి వృత్తుల వారికి గురువారం బహుకరించారు. లబ్ధిదారులైన పొత్తూరి రవిచంద్ర, తులసి నాగరాజు, అద్దంకి రాంబాబుకు క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ అందజేశారు. తోపుడు బండ్లను ఇతరులకు ఇవ్వటం, అద్దెకు ఇవ్వటం చేయకుండా తమ కుటుంబాలకు ఆసరాగా వాడుకోవాలని చెప్పారు. లబ్ధిదారులు రోటరీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ కోమటి ఆంజనేయులు, నాగభైరు శ్రీనివాసరావు, పాబోలు వెంకటేశ్వర్లు, పాబోలు ఉదయభాస్కర్, కాసా అశోక్, గడ్డిపాటి శ్రీనివాసరావు, కోడూరి సుబ్రహ్మణ్యాచారి, పోలిశెట్టి చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి - కొల్లూరు

స్థానిక రైతు సేవా కేంద్రం నందు సబ్సిడీపై వరి విత్తనాలను రైతులకు శాసన సభ్యులు నక్క ఆనందబాబు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బిపిటి 5204 రకం వరి విత్తనం 240క్వింటాళ్ల విత్తనాలు రైతులు అందించడానికి సిద్ధంగా ఉంచామని తెలిపారు. ఒక కేజీ వరి విత్తనం పూర్తి ఖరీదు రూ.43 కాగా సబ్సిడీ పోను కేజీకి రూ.38కి అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన ప్రసాద్, ఎఒ వి నరేంద్రబాబు పాల్గొన్నారు.


విత్తనాలు పంపిణీ చేస్తున్న ఆనందబాబు

ప్రజాశక్తి 5
శుక్రవారం 27 జూన్ 2025

లో గ్రేడ్‌ను కొనుగోలు చేయాలని..

పొగాకు రైతుల ఆందోళన

- జాతీయ రహదారిపై పొగాకు దహనం చేసి నిరసన
- ట్రాఫిక్‌కు అంతరాయం


జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న రైతులు

ప్రజాశక్తి-మద్దిపాడు

నెంబర్ పొగాకు మాత్రమే కొనుగోలు చేస్తూ లోగ్రేడ్ పొగాకును వెనక్కి పంపడంతో రైతులు ఆగ్రహించారు. వెల్లంపల్లి వద్ద జాతీయ రహదారిపై గురువారం ఆందోళనకు దిగారు. పొగాకు బేళ్లను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ లోగ్రేడ్ పొగాకు క్వింటా రూ.18 వేలకు కొంటామని చెప్పారన్నారు. ఇప్పుడు క్వింటా రూ.16 వేలకు కూడా కొనడం లేదని పేర్కొన్నారు. అదేమని అడిగితే వెనక్కి తీసుకెళ్ల మంటున్నారని తెలిపారు. వేలం కేంద్రానికి తీసుకొచ్చిన పొగాకు బేళ్లను సగానికి సగం వెనక్కి పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెంబర్ పొగాకు మాత్రమే కొనుగోలు చేస్తూ లోగ్రేడ్ పొగాకును ఎందుకు వెనక్కి పంపుతున్నారని పొగాకు బోర్డు అధికారులను ప్రశ్నించారు. కంపెనీ ప్రతినిధులు బయ్యర్లతో కుమ్మక్కై ధరలు తగ్గిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. లోగ్రేడ్ పొగాకును కొనుగోలు చేయకపోతే క్రాప్ హాలిడేను ప్రకటిస్తామని రైతులు తెలిపారు. దూరప్రాంతాల నుంచి తెచ్చిన పొగాకు బేళ్లను సగం బాగాలేదని కారణం చెప్పి వెనక్కి పంపడంతో అదనంగా ఖర్చులు పెరుగుతున్నాయని తెలిపారు. ఉన్న పొగాకును కొనుగోలు చేయకుండానే మరల పొగాకును సాగుకు బోర్డు అధికారులు సీడ్స్ పంపిణీ చేయడంలో ఆంతర్యం ఏంటని వారు ప్రశ్నించారు. గ్రేడ్ పొగాకును కొనుగోలు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం బోర్డు అధికారులు రైతులను చర్చలకు పిలవగా అవి సఫలం కాలేదు. అన్ని పొగాకు బేళ్లను కొంటాం అంటేనే తీసుకువస్తామంటూ రైతులు తెగేసి చెప్పి బోర్డు వద్ద నుంచి వెళ్లిపోయారు. రైతులు పెద్ద సంఖ్యలో జాతీయ రహదారిపై ధర్నాకు దిగడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ధర్నాలో 200 మంది పైగా రైతులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించాలి : ఎంపీ



ర్యాలీలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, ఎస్పి, ఇతర అధికారులు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను సమాజంలో పూర్తిగా నిర్మూలించినప్పుడే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా 'నషాముక్తభారత్' కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పోలీసులు, వివిధ శాఖల అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎంపీ కృష్ణ ప్రసాద్,కలెక్టర్ వెంకట మురళి కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గంజాయి ఉత్పత్తి, వాడకం, విక్రయం రవాణా నేరమని తెలిపారు. కొంతమంది వ్యక్తులు చిన్నారులు, యువతనే లక్ష్యంగా చేసుకుని గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంకట మురళి మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు విద్యార్థులు, యువత బానిసలై తమ జీవితాలను ఛిద్రం చేసుకోవద్దని తెలిపారు. బాపట్లను నషా ముక్త్ జిల్లాగా నిలపడానికి అందరూ కృషి చేయాలన్నారు. మాదకద్రవ్యాలు తయారీ, వినియోగం, రవాణా విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించే బాధ్యత పోలీసులపై ఉందన్నారు. మంచి సమాజ నిర్మాణం కోసం విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఎస్పి తుషార్ డూడి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో అందరిని సమీకరించుకుని పెద్ద ఎత్తున ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా అధికారులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీసు సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

జగన్ మోహన్ రెడ్డిపై దిగజారుడు వ్యాఖ్యలు తగవు

వైసిపి ఒంగోలు నియోజక వర్గ సమన్వకర్త చుండూరు రవి బాబు


మాట్లాడుతున్న చుండూరి రవిబాబు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ప్రజా సమస్యలు పక్క దారి పట్టించేందుకు ఇరిగేషన్ శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తమ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పై దిగజారుడు వ్యాఖ్యలు చేసినట్లు వైసిపి ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరు రవిబాబు ఆరోపించారు. వైసిపి జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం ఒంగోలు పర్యటనకు వచ్చిన మంత్రి ప్రకాశం జిల్లా వాసుల చిరకాల వాంఛ అయిన వెలిగొండ ప్రాజెక్టు గురించి మాట్లాడతారని ఆశిస్తే, ప్రజల్ని పక్కదారి పట్టించేందుకు జగన్ పర్యటనలో ప్రమాదవశాత్తు జరిగిన ఘటనను వక్రీకరించి దళితుడిని జగన్ వాహనంతో తొక్కించి చంపారని వ్యాఖ్యానించడం మంత్రి హోదాలో ఆయనకు తగదని హితవు పలికారు. ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా పోలీస్ అధికారులు తొలుత ప్రకటించారని గుర్తు చేశారు. 24 గంటల అనంతరం మరో వీడియో రిలీజ్ చేయడం వెనుక కుట్ర దాగుందని ఆరోపించారు. పోస్టు మార్టం రిపోర్ట్ లోనూ స్వల్ప గాయాలు అయినట్లు నివేదిక ఇచ్చారన్నారు. ప్రమాదవశాత్తు జరిగిన ఘటనకు సంబంధించిన జగన్ మోహన్ రెడ్డిపై అక్రమకేసు నమోదు చేసినట్లు తెలిపారు. వాహనంలో ఉన్న నేతలపై కూడా కేసు మోపినట్లు ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై తమ పార్టీ తీవ్రంగా స్పందించిందని, ఆ కుటుంబానికి సాయం కూడా అందించిందని పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఉద్దేశ్య పూర్వకంగా వాహనంతో తొక్కించినట్లు మంత్రి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. మంత్రి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దళితులపై జగన్‌కు ప్రేమ లేదని మంత్రి చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పు పట్టారు. జగన్‌పై ఉన్న ప్రేమతోనే రెంటపాలలో జగన్‌కు ఎస్‌సీలు బ్రహ్మరథం పట్టినట్లు తెలిపారు. సరైన భద్రత కల్పించడంలో పోలీసులు విఫలం చెందారని ఆరోపించారు. ఓ వ్యక్తి మరణిస్తే కార్యక్రమం వాయిదా వేయకుండా పర్యటన కొనసాగించారని మంత్రి చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. లోకేష్ పర్యటన సమయంలో తారకరత్నకు గుండెపోటు వస్తే పర్యటన వాయిదా వేశారా? అని ప్రశ్నించారు. చంద్రబాబు పర్యటన సందర్భంగా కందుకూరు జరిగిన తొక్కిసలాటలో 8 మంది మరణిస్తే వాయిదా వేశారా? అని ప్రశ్నించారు. ప్రజలకు దగ్గరవుతున్న జగన్ మోహన్ రెడ్డిని విలన్‌గా చిత్రీకరిస్తూ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సరైన సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు. ప్రజాసమస్యలు గాలికి వదిలి వేసి నీచరాజకీయాలు చేస్తే ప్రజలు సహించరన్నారు. జగన్ పర్యటనలో రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు ప్రదర్శించిన వ్యక్తి బుల్లెట్ రవితేజ పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి కార్యకర్తేనని ఆరోపించారు. తమ నేత జగన్ ఏనాడూ దిగజారుడు వ్యాఖ్యలు చేయలేదని తెలిపారు. రాష్ట్రంలో గంజాయి బ్యాచ్‌ల ఆగడలతో కాలేజీ విద్యార్థినులకు భద్రత లేకుండా పోతుందన్నారు. ఈ సమావేశంలో వైసిపి నగర అధ్యక్షుడు కటారి శంకర్ రావు, కొత్తపట్నం మండల వైసిపి అధ్యక్షులు లంకపోతు అంజిరెడ్డి, వైసిపి ఒంగోలు రూరల్ అధ్యక్షులు మన్నే శ్రీనివాసరావు , నాగులుప్పలపాడు మండల అధ్యక్షులు పోలవరపు శ్రీమన్నారాయణ , లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు నగరికంటి శ్రీనివాస్ రావు , కార్పొరేటర్ ఇమ్రాన్, రాష్ట్ర రైతు వింగ్ జోనల్ ఇన్‌ఛార్జి ఆళ్ల రవీంద్ర రెడ్డి ,దేవా ఒంగోలు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు పెట్లూరి ప్రసాద్, రామిరెడ్డి, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

బూట్లు పంపిణీ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

విద్యార్థులను చదువే ఉన్నత స్థితికి చేరుస్తుందని మానవత సేవాసంస్థ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు తెలిపారు. స్థానిక కబాడీ పాలెంలో మానవత సేవాసంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిక్కాల కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సుబ్బారావు మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా చిన్నారులకు బూట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు చదువులపై శ్రద్ధ వహించాలన్నారు. సెల్ ఫోన్ లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. పదిసార్లు చదవడం కన్నా ఒకసారి రాస్తే అది ఎక్కువ కాలం గుర్తుండి పోతుందన్నారు. కాబట్టి విద్యార్థులు చదివిన ప్రతిదాన్ని రాసుకునే అలవాటు చేసుకోవాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నతస్థితికి ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సెక్రెటరీ బుచ్చేశ్వరరావు, చిక్కాల హరిబాబు, కబాడీపాలెం వాసులు సుశీల, పి.రాజశేఖర్ పాల్గొన్నారు.

డాక్టర్ రామకృష్ణకు ఘన నివాళి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ వంకాయలపాటి రామకృష్ణ స్మృతి సాహిత్య లోకానికి తీరని లోటని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో మహిళాభ్యుదయ సమితి కార్యాలయంలో కళామిత్ర మండలి (తెలుగులోగిలి) జాతీయ సంస్థ మరియు నరసం సంయుక్త నిర్వహణలో రామకృష్ణ 4వ వర్ధంతి సంస్మరణ సభ గురువారం నిర్వహించారు. తొలుత రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళామిత్రమండలి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమ్మరావు పర్యవేక్షణలో నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ రామకృష్ణ కళామిత్ర మండలి కి ప్రధాన కార్యదర్శి గా,ఎన్టీఆర్ కళాపరిషత్తుకు పిఆర్‌ఓగా చేసిన సేవలు మరువలేమన్నారు. తేళ్ల అరుణ మాట్లాడుతూ నరసం కార్య నిర్వాహణలో రామకృష్ణ పాత్ర ఏనాడు మర్చిపోలేనిదని తెలిపారు. డాక్టర్ నూనె అంకమ్మరావు మాట్లాడుతూ రామకృష్ణ మంచి స్నేహితుడుగా, నిజమైన మానవత్వం కలిగిన వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసం రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు సింహాద్రి జ్యోతిర్మయి, శ్రీ కృష్ణ దేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు కుర్రాప్రసాద్ బాబు, ఓరుగంటి ప్రసాద్,యం .సూర్యకుమారి, ఎడనల మల్లికార్జునరావు, యువి.రత్నం, రం అరుణ, , నాళం నరసమ్మ, రాయపాటి సీతమ్మ,¯ .బాలకోటయ్య, గుంటూరు సత్యనారాయణ, నాగ మనోహర లోహియా, భార్య జయలక్ష్మి, కుమార్తెలు కళ్యాణి,బిందుపాల్గొన్నారు.

వైసిపి ఆర్‌టిఐ వింగ్ రాష్ట్ర సెక్రటరీగా సానికొమ్ము

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

కొత్తపట్నం మండలానికి చెందిన సానికొమ్ము రామిరెడ్డిని వైసిపి ఆర్‌టిఐ రాష్ట్ర సెక్రటరీగా ఆ పార్టీ అధిష్ఠానం నియమించింది. అదేవిధంగా గత ప్రభుత్వంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్‌గా పని చేసిన ఆళ్ల రవీంద్ర రెడ్డిని వైసిపి రైతు విభాగం జోనల్ ప్రెసిడెంట్‌గా నియమించింది. ఈ సందర్భంగా వారు వైసిపి ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరు రవిబాబును ఆపార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమకు పదవులు వచ్చేందుకు కృషి చేసి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వైవి. సుబ్బారెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి, వైసిపి ఒంగోలు మండల అధ్యక్షులు మన్నే శ్రీనివాసరావు, ప్రకాశం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నగరికంటి శ్రీనివాసరావు, వైసిపి ఒంగోలు నగర అధ్యక్షుడు కటారి శంకర్ రావు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందిస్తున్న ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు

పేద మహిళకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బాపట్ల

అనారోగ్యం, పేదరికంతో ఇబ్బందులు పడుతూ పట్టణంలోని బేతనీకాలనీలో మృతి చెందిన మరియమ్మ అంత్యక్రియలకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు గురువారం ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణంలోని బేతని కాలనీ చెందిన మరియమ్మ అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందారని, ఆమె అంత్యక్రియలకు తమ వంతు సహకారంగా మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశామని అన్నారు. ఆమె భర్త రెండేళ్ల క్రితం మరణించి నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వీరికి ఇద్దరు కుమార్తెలు పేదరికంతో ఇబ్బందులు పడుతున్నారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్, అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, కోశాధికారి జోగి సువర్ణరాజు, సభ్యులు షేక్ సుభాని, బండ్రెడ్డి అంకమ్మరావు, విన్నకోట శ్రీనివాసరావు, రాబర్ట్ వెస్లీ, తన్నీరు గోపి పాల్గొన్నారు.



విద్యార్థులు అవగాహన కల్పిస్తున్న విజయమ్మ

ఎనీమియా పరీక్షలు నిర్వహించాలి

ప్రజాశక్తి - బాపట్ల

జిల్లాలో 40ఏళ్ల లోపు గిరిజనులకు సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ వైద్యాధికారులను ఆదేశించారు. పట్టణంలో ఎస్టీ బాలుర వసతి గృహాన్ని గురువారం ఆమె సందర్శించారు. ఈ వ్యాధి పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ వ్యాధి వారసత్వంగా వచ్చే రుగ్మతల్లో ఒకటని అన్నారు. ఈ వ్యాధి వచ్చిన వారికి రక్త కణాల సంఖ్య తగ్గడం, శరీరం, కళ్ళు పసుపు రంగులోకి మారటం, తీవ్రమైన కీళ్ల నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటాయని అన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 18822 గిరిజనులకు సికిల్ సెల్ ఎనీమియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించామని అన్నారు. జాతీయ హెల్త్ మిషన్ ఆదేశాల మేరకు జరిగే నిర్ధారణ కార్యక్రమంలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి జిల్లా నోడల్ అధికారి ఎం మనోజ్ ప్రద్యోత్ కుమార్, సిహెచ్ఓలు, ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.



సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఆనందబాబు

సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి - వేమూరు

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ముగ్గురికి మంజూరైన సిఎం సహాయ నిధి చెక్కులను శాసన సభ్యులు నక్కా ఆనందబాబు గురువారం అందజేశారు. కూచిపూడికి చెందిన జాస్తి బేబీ సరోజినీకి రు.1,48,636, కొల్లూరు మండలం రావికంపాడుకు చెందిన దొడ్డపనేని రాజేంద్ర ప్రసాద్‌కు రు.87,505, వేమూరు మండలం చావలికి చెందిన విష్ణుమొలకల సీతారావమ్మకు రు.55,206 చొప్పున అందజేశారు.

మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు


ప్రజాశక్తి - బాపట్ల

విద్యార్థులు మాదగ ద్రవ్యాలకు దూరంగా ఉండాలని మెరైన్ పోలీసు స్టేషన్ సిఐ టి లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సూర్యలంక కోస్టల్ సెక్యూరిటీ పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో సూర్యలంక ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లోని కేంద్రీయ విద్యాలయం, ముత్తాయిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులతో అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. కేంద్రీయ విద్యాలయంలో జరిగిన సభలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే భౌతిక, మానసిక, సామాజిక నష్టాలపై సీఐ లక్ష్మీనారాయణరెడ్డి అవగాహన కల్పించారు. ఎస్ఐలు శివనాగిరెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మేదరమెట్ల : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అద్దంకి రూరల్ సిఐ డి మల్లికార్జునరావు మాట్లాడారు. కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్, ప్రోగ్రాం మేనేజర్ డిసిహెచ్ కోటేశ్వరరావు, అనిల్ కుమార్, కె దుర్గా, ఎం మల్లేశ్వరి, ఎం సామ్రాజ్యం, భవాని, వి లక్ష్మి, తేజస్విని, రజిని పాల్గొన్నారు. పోలీసులు విద్యార్థినీ, విద్యార్థులచే అవగాహన ర్యాలి గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో అద్దంకి రూరల్ సీఐ డీ మల్లికార్జునరావు, మేదరమెట్ల, కొరిశపాడు పోలీసు స్టేషన్ల సిబ్బంది, సెయింట్ ఆర్నాల్డ్స్, రాధా గీతం ఉన్నత పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అద్దంకి : ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు గురువారం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల దుష్ఫలితాలు వివరించారు. న్యాయవాదులు టి మార్తా శ్రీను, ఎం ప్రకాష్, షేక్ మహ్మద్ రఫీ, కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

పర్చూరు : ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న మారకద్రవ్యాల జోలికి వెళ్లొద్దని, వాటికి దూరంగా ఉండాలని తహశీల్దారు బ్రహ్మయ్య పేర్కొన్నారు. గురువారం జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. స్థానిక బిఎఆర్ అండ్ టిఎ జూనియర్ కళాశాల నుండి ఇంకొల్లు రోడ్డులోని ఆర్టిసి బస్టాండ్, బొమ్మల సెంటర్ వరకు నిర్వహించారు. బొమ్మలు సెంటర్లో మానవహారంగా ఏర్పడి ప్లక్ల కార్డుతో నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఇఓపిఆర్డి కె సత్యనారాయణ, ఎం ఈఓ పి వెంకటరా మయ్య, వెంకటేశ్వర్లు, ఎస్ఐ మాల్యాద్రి, కళాశాల ప్రిన్సిపాల్ శేషు కుమారి, విఆర్ఓ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి మస్తానరావు, హెచ్ఎం ప్రసాద్ పాల్గొన్నారు. మండలంలోని ఉప్పుటూరులో హెూమియో డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడారు.



కొల్లూరు ర్యాలీలో ఎంఎల్ఎ ఆనందబాబు

చీరాల : యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యం వైపు పయనించాలని ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు అన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలన మత్తు రహిత సమాజం తమ లక్ష్యమనే నినాదంతో గురువారం ర్యాలీ నిర్వహించారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. తహశీల్దారు గోపి కృష్ణ, ఎంపిడిఒ శివన్నారాయణ, ఎంఈఓలు పి సుబ్రహ్మణ్యేశ్వ రరావు, పి సుధారాణి, హెచ్ఎం ఎ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వేటపాలెం : డ్రగ్స్ వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన ఐసిడిఎస్ సూపర్ వైజర్ శేషమ్మ గురువారం అవగాహన కల్పించారు. హెచ్ఎం తలమల దీప్తి మాట్లాడుతూ దేశ అభివృద్ధికి పాటుపడాల్సిన యువత, ఉన్నత స్థాయి ఉద్యోగులు, సినీ ప్రముఖులు డ్రగ్స్‌కు బానిసలై, తమ ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు.

సంతమాగులూరు : డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత కృషి చేయాలని ఎస్ఐ పట్టాభిరామయ్య కోరారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, మండల పరిషత్, రెవిన్యూ అధికారులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి వై ఎలమంద, పి బాలమ్మ, సిఐ వెంకటరావు, ఎంపిడిఒ జ్యోతిర్మయి, డిప్యూటీ తహశీల్దారు రాఘవరావు, బల్లికురవ ఎస్ఐ నాగరాజు పాల్గొన్నారు.

రేపల్లె : మాదకద్రవ్యాల భూతాన్ని తరిమికొట్టి మత్తు రహిత సమాజాన్ని నిర్మిద్దామని డిఎస్పి ఎ శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలో సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఏబీఆర్ కాలేజీ నుండి రింగ్ రోడ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్డీఓ ఎన్ రామలక్ష్మి, ఇంచార్జ్ ఎంపిడిఒ ప్రసాద్ బాబు, మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్, జనసేన పట్టణ అధ్యక్షులు ఆర్ మహేష్ పాల్గొన్నారు.

యద్దనపూడి : మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ పిటివి కృష్ణ మాట్లాడారు. ముద్దన హనుమయ్య ఉన్నత పాఠశాల విద్యార్దులు ర్యాలీ చేశారు. పోలూరు, పూనూరులో విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీను, బాబురావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, ఉపాధ్యాయులు తోలపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొల్లూరు : వివేక స్కూలు నుండి బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థులతో డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణం కొరకు నిర్వహించిన ర్యాలీలో శాసన సభ్యులు నక్క ఆనందబాబు మాట్లాడారు. తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తహశీల్దారు బి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పంగులూరు : మండలంలోని ముప్పవరంలో రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబు ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పుచ్చకాయల ప్రసాదు, తెలుగుదేశం నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. ఎంపిడిఒ ఎస్ వెంకటరమణ, తహశీల్దారు మేక శ్రీనివాసరావు, వేమూరు తహశీల్దారు సుశీల, అమృతలూరు ఎంపిడిఒ మారుతి శేషమాంబ, తహశీల్దారు పాల్గొని మాట్లాడారు.

గత ప్రభుత్వంలో డ్రగ్స్ అదుపులేదు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్



ఏలూరి సాంబశివరావు

రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని కూటమి ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తోందని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. 'ఈగల్' టీం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డ్రోన్లు, శాటిలైట్లు, జీపీఎస్ ట్రాకింగ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, ఎఐ ఆధారిత సీసీ టీవీలు వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులతో గంజాయి నియంత్రణకు ప్రభుత్వం నడుం బిగించిందని తెలిపారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ రాజ్యమేలిందని తెలిపారు.

కలెక్టర్ చేతుల మీదుగా రెడ్‌క్రాస్ సేవా అవార్డు



కమిషనర్ రఘునాథరెడ్డికి అవార్డు అందిస్తున్న కలెక్టర్



అవార్డు అందుకుంటున్న రేపల్లె తహశీల్దారు శ్రీనివాసరావు

ప్రజాశక్తి - బాపట్ల

రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదులో పురపాలక సంఘం జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచేందుకు విశేష కృషి చేసిన మునిసిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డిని కలెక్టర్ జె వెంకట మురళి అవార్డు అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్డీఓ గ్లోరియా, వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ బిఎస్ నారాయణభట్టు, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు. రెడ్ క్రాస్ సేవలు ముందుకు తీసుకెళ్లడంలో తహశీల్దారు సలీమా సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ వెంకట మురళి అన్నారు. రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదులో ముందంజలో ఉంచడంలో ఆమెకు గురువారం అవార్డు, ప్రశంసా పత్రం అందజేశారు.

కర్లపాలెం : మండలంలో రెడ్ క్రాస్ సొసైటీ సేవలో భాగంగా పోలీసురావుకు గురువారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అవార్డును కలెక్టర్ జె వెంకట మురళి అందించారు. అవార్డు పొందడం సంతోషంగా ఉందని పోలీసురావు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ గ్లోరియా, డిఎంహెచ్ఓ, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ నారాయణబట్టు పాల్గొన్నారు.

రేపల్లె : రెడ్ క్రాస్ సొసైటీకి ఉత్తమ సేవలు అందించినందుకు కలెక్టర్ జె వెంకట మురళి చేతుల మీదుగా తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు ప్రశంసా పత్రం, అవార్డు గురువారం అందుకున్నారు.

పర్చూరు : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరుపున 108 మందిని సభ్యులుగా చేర్పించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిన తహశీల్దారు బ్రహ్మయ్యకు కలెక్టర్ జె వెంకట మరళి చేతుల మీదుగా రెడ్‌క్రాస్ అవార్డు గురువారం కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ 108 మందిని సభ్యులుగా చేర్పించడానికి సహకరించిన ఎస్ఐ, డిప్యూటీ తహశీల్దారు, సర్వేయర్లు, విఆర్ఓకు కృతజ్ఞతలు తెలిపారు.


పంగులూరు : రెడ్ క్రాస్‌లో ఎక్కువ మందిని సభ్యులుగా చేర్చినందుకు కలెక్టర్ వెంకట మురళి తహశీల్దారు సింగారావును ఘనంగా సత్కరించారు. మండలంలో 64 మందిని చేర్పించారు. ప్రశంసా పత్రం అందజేశారు.



కలెక్టర్‌చే అవార్డు అందుకుంటున్న పర్చూరు తహశీల్దారు



అవార్డు అందుకుంటున్న పోలీసురావు



అవార్డు అందుకుంటున్న తహశీల్దారు సింగారావు

కలుషిత నీటితో పొంచి ఉన్న ప్రమాదం


వేమవరంలో కాలువ పక్కనే తరణి బేవరేజస్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

సురక్షిత త్రాగునీటి కోసం ఏర్పాటు చేస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్లు, బేవరైజస్ కంపెనీలు ఎక్కడికక్కడ ఇబ్బడి ముబ్బడిగా నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తూ ప్రజల సొమ్ము దోచుకుంటున్నారు. దీనిలో కలిపే రసాయనాలతో మనుషులకు కీళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పుల వంటి అనేక రకాల సమస్యలు వస్తున్నప్పటికీ ఆ త్రాగునీటినే ప్రజలు సొమ్ము చెల్లించి మరీ వినియోగిస్తున్నారు. వీటిని నిర్మించే యజమానులు మురుగు నీటి పారుదల కాలువకు సమీపంలో లేదా ప్లాంట్ నుండి విడుదలయ్యే రసాయనాలు కలిసిన వ్యర్థ నీటిని పైపుల ద్వారా మురుగు కాలువలోకి మళ్ళించుకోవాలి. కానీ మురుగు కాలువతో వీరికి పని లేదు. దీనికి సంబంధించిన నిబంధనలు ఎక్కడ అమలు చేయకుండానే కాసులకు కక్కుర్తి పడి వ్యవహరిస్తున్నారు. మండలంలోని సూర్యపల్లి పంచాయతీలోని వేమవరం సాగునీటి కాలువ ప్రక్కన తరిణి బేవరేజస్ కంపెనీ మూడేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. ఈ కంపెనీలో వివిధ స్థాయిలో మినరల్ వాటర్ బాటిళ్ల తయారవుతూ ఉంటాయి. వీటిని స్థానికంగానే కాక ఇతర ప్రాంతాలకు తరలిస్తూ ఉంటారు. నిత్యం కెమికల్‌తో కలిపిన నీటితో బాటిళ్ల వేల సంఖ్యలో తయారవుతుంటాయి. దీని తయారీకి వినియోగించే రసాయనాలతో కూడిన వ్యర్థ నీరు పక్కనే ఉన్న సాగునీటి కాలంలోకి పైపుల ద్వారా విడుదల చేస్తున్నారు. దీనివలన ఒక కాలం అంటూ లేకుండా నిత్యం వ్యర్థ నీరు కాలువలోనే ఉండిపోతుంది. సాగునీటి సమయంలో ఈ వ్యర్థనీరు సాగునీటితో కలిసి పంట పొలాల్లోకి వెళ్లి కలుషితం అవుతుందని రైతులు వాపోతున్నారు. ఈ కాలువ భట్టిప్రోలు, నగరం మండలాల పరిధిలో విస్తరించి ఉంది. దీని ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుంది. రైతులకు అత్యంత ప్రాధాన్యత కలిగిన కాలువలో బేవరజస్ కంపెనీ విడుదల చేసే రసాయనాలతో కలిసిన నీటితో పంట పొలాలకు ముప్పు పొంచి ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని అధికారులు

పట్టెడన్నం పెట్టే వ్యవసాయ సాగునీటి కాలువను కంపెనీలు తయారు చేసే రసాయనాలతో కూడిన వ్యర్థనీరు కలిసి పండే పంటలకు, వినియోగించుకునే ప్రజలకు కనిపించకుండా అనేక రకాల అనర్థాలు జరుగుతూ ఉంటాయని, ఈ విషయం తెలిసినప్పటికీ సంబంధిత అధికారుల చర్యలు ఎక్కడా తీసుకోవడం లేదని రైతులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. సాగునీటి కాలువ పక్కన ఏర్పాటు చేసిన ఈ కంపెనీకి అధికారులు ఏ విధంగా అనుమతులు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. కంపెనీ ఎక్కడ ఏర్పాటు చేసుకున్నా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ రసాయనాలతో కూడిన వ్యర్థనీటిని సాగునీటి కాలువల్లో వదలడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మురుగు కాలువలోకి ఏర్పాటు చేసుకునే విధంగా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ పనుల సమయంలో ఈ కాలువ ద్వారా పారుదలయ్యే సాగునీటిని దిగు ప్రాంతాల వ్యవసాయ కూలీలు సైతం త్రాగటానికి వినియోగిస్తూ ఉంటారని, అలాంటి ప్రాధాన్యత కలిగిన సాగునీటి కాలువ కలుషితం కాకుండా చూడాలని కోరుతున్నారు. ఈ విషయంపై నీటిపారుదల శాఖ ఎఇ సువర్చల మాట్లాడుతూ సాగునీటి కాలువలోకి బేవరేజస్ వేస్ట్ వాటర్ విడుదలవుతున్నట్లు గమనించలేదని, దీనిని తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకుంటామని అన్నారు.


పంట కాలువలోకి వదులుతున్న బేవరేజెస్ వ్యర్థాలు


మాట్లాడుతున్న ఆర్‌టిఒ టికె పరంధామరెడ్డి

పెట్రోలు బంకులో లక్కీడ్రా

ప్రజాశక్తి - కర్లపాలెం

జాతీయ రహదారి 216 ప్రక్కన గల భారత్ పెట్రోల్ బంక్ నందు ఏర్పాటు చేసిన లక్కీ డ్రాలో విజేతలకు ఆర్‌టిఒ టికె పరంధామరెడ్డి గురువారం బహుమతులు అంజేశారు. గత 90 రోజులుగా పెట్రోల్ బంకు నందు డీజిల్, పెట్రోల్ కొనుగోలు చేసిన వాహనదారులకు కూపన్లు అందజేశారు. ఈ కూపన్లలో లక్కీ డ్రా తీసి విజేతలను ఎంపిక చేశారు. మొదటి బహుమతి గోనరాజుకు ఎల్‌ఈడి టీవీ, 2వ బహుమతి బాపట్లకు చెందిన నక్కల ఎఫ్రాన్‌కు గ్రైండర్, 3వ బహుమతి పెద్దపులుగువారిపాలెంకు చెందిన కె శ్రీనివాసరెడ్డికి మిక్సీ, 4వ బహుమతి ఎట్రావారిపాలెంకు చెందిన నందిపాటి యువరాజుకు ఎలక్ట్రికల్ కుక్కర్, 5వ బహుమతి ఎంవిరాజుపాలెంకు చెందిన ఎస్ కోటిరెడ్డికి గ్యాస్ స్టవ్ అందజేశారు. కార్యక్రమంలో స్టేషన్ నిర్వాహకులు పేరాల వెంకట సురేష్, ఎంవిఐ రంగారావు, పందరబోయిన సుబ్బారావు, తాండ్ర సాంబశివరావు, మందపాటి పరమానంద కుమార్, ఆట్ల హరిబాబురెడ్డి, మల్లికార్జునరావు, షేక్ అబ్దుల్లా, నక్కల శ్రీనివాసరావు, పసుపులేటి ఏడుకొండలు పాల్గొన్నారు.


ట్యాబులు అందజేసిన కమిషనర్ రఘునాథరెడ్డి

మెప్మా ఆర్‌పిలకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి - బాపట్ల

మెప్మా ద్వారా పట్టణంలో డ్వాక్రా గ్రూపులను బలోపేతం చేసేందుకు 60మంది యానిమేటర్లు, ఆర్పీలకు ట్యాబ్‌లను అందజేసినట్లు కమిషనర్ రఘునాథరెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్లో ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉపాధి కల్పించే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రుణాలు ఇప్పించడం వంటి అనేక కార్యక్రమాలకు ట్యాబ్ ద్వారా యానిమేటర్లు పనిచేస్తారని తెలిపారు.

ఉపాధ్యాయుడు డాక్టర్ రామకృష్ణకు నివాళి

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉత్తమ ఉపాధ్యాయుడు, కవి డాక్టర్ వంకాయలపాటి రామకృష్ణ 4వ సంస్మరణ సభ గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సభలో ప్రధానోపాధ్యాయులు ఎం రాఘవరెడ్డి మాట్లాడుతూ వంకాయలపాటి రామకృష్ణ తెలుగు ఉపాధ్యయునిగానే కాక మంచి రచయితగా అనేక అవార్డులు అందుకున్నారని అన్నారు. విద్యార్థులకు ఉత్తమ బోధన అందించడంతో పాటు పేద విద్యార్థులను ప్రోత్సహించే వారని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులు రామకృష్ణ శైలిని విడనాడకుండా విద్యార్థులకు, విద్యారంగానికి సేవ చేస్తున్నారని అన్నారు. రామకృష్ణ సతీమణి జయలక్ష్మి మాట్లాడుతూ విద్యారాంగానికి, విద్యార్థులకు ఆయన చేసిన విధంగానే వీలున్నంత వరకు తాము కూడ సేవ చేస్తామని అన్నారు. సంస్మరణ సభ సందర్భంగా ఉన్నత పాఠశాల నందు 200మంది విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో రామకృష్ణ కుమార్తె హిమబిందు, అల్లుడు డాక్టర్ బ్రహ్మ, ఉపాధ్యాయులు రామ మోహనరావు, రజిని, ప్రసన్న, ప్రసాదరావు, యోహాను, జి శ్రీను, కృష్ణారెడ్డి, చల్లా శ్రీను, ఒఎ అంకమ్మరావు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పాఠశాలకు విద్యా సామగ్రి అందజేత

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రొటేరియన్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి సౌజన్యంతో తిమ్మాయపాలెంలోని ఆది ఆంధ్ర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రూ.7,500 విలువ చేసే విద్యా విషయిక సామాగ్రిని గురువారం అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం బి లక్ష్మీకుమారి, ఎంఇఒ బూదాటి సుధాకరరావు, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, కోశాధికారి మలాది శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎంవి రమణారెడ్డి, మల్లిక, బి పద్మ, వై సుధారాణి, పువ్వాడ రామకోటేశ్వరరావు, పాపారావు మాస్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ బూదాటి సుధాకరరావు మాట్లాడుతూ శ్రీరామచంద్రమూర్తి సేవా దృక్పథంతో ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ పిల్లలు మంచి విద్యా నైపుణ్యాలు, క్రమశిక్షణ, ఆట పాటలతో బాగుపడాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తయారు కావాలని కోరారు. రోటరీ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల చదువులకు ఉపకరిస్తాయని అన్నారు. కార్యక్రమం అనంతరం పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, ఎంఈఓ సుధాకరరావును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

బాపట్లకు చేరిన మొక్కల యాత్రికుడు ముత్తు సెల్వన్

ప్రజాశక్తి - బాపట్ల

ప్రాణవాయువు అందక ఎవరూ మృతి చెందకూడదన్న లక్ష్యంతో తమిళనాడులోని కోయంబత్తూరుకు చెందిన ముత్తు సెల్వన్ సైకిల్‌పై చేపట్టిన ఆసియా దేశాల యాత్ర గురువారం బాపట్ల చేరుకున్నారు. 'కొవిడ్ సమయంలో ఆక్సిజన్ లేకుండా చాలామంది మృత్యువాత పడడం తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. దీంతో 2021 డిసెంబరులో యాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. దారిపొడవునా మొక్కలు నాటాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. భారత దేశంతో పాటు నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్ తదితర ప్రాంతాలకు వెళుతున్నట్లు తెలిపారు. ఆయనను సుపట్టణానికి చెందిన అల్లం గోపికృష్ణ, మందపాటి ఆంధ్రేయ, భోగిరెడ్డి రమేష్ రెడ్డి, కర్పూరపు రామారావు, వేమవరపు విజయ్ కుమార్, చేజర్ల సతీష్, అయినంపూడి శాలెం రాజు, అడే వంశీ, కారుమూరి అంజనేష్, గుర్రపు శాల జోషి అభినందించారు.


ఎఫ్‌ఒ వినయ్‌ని సత్కరిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అగ్నిమాపక అధికారిగా వినయ్

ప్రజాశక్తి అద్దంకి

అగ్నిమాపక అధికారిగా వినయ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని అన్నారు. సింగరకొండ రోడ్డులో ఫైర్ స్టేషన్ నూతనంగా నిర్మిస్తున్న ప్రాంతాన్ని సిబ్బందితో కలిసి పరిశీలించారు.


పరిశీలిస్తున్న ఇఒఆర్‌డి లింగిశెట్టి కృష్ణ

తాగునీటి పథకం పరిశీలన

ప్రజాశక్తి- కారంచేడు

కారంచేడు గ్రామంలోపి డబ్ల్యూడి పథకం ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిని ఈఓఆర్డి లింగిశెట్టి కృష్ణ గురువారం పరిశీలించారు. పరశుభ్రమైన మంచినీటిని ప్రజలకు అందిస్తున్నారా? లేదా అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సురక్షిత మంచినీటిని సరఫరా చేయాల్సిన బాధ్యత పంచాయతీలపై ఉన్నదని చెప్పారు.

టీబీపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి- చీరాల

టిబి ముక్తి భారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మరియమ్మపేట పీహెచ్సీ వద్ద గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ 60ఏళ్ల పైబడిన వారికి, మధుమేహ వ్యాధిగ్రస్తులు, గతంలో టీబీ మందులు వాడిన వారి ఇంటిలో వారికి, దీర్ఘకాలంగా వ్యాధులకు మందులు మింగేవారు తప్పకుండా టిబి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ శ్రీ లక్ష్మీ, హెల్త్ సూపర్వైజర్ బేబమ్మ, ఎఎన్ఎం కళ్యాణి, శీలమ్మ, ఆశా కార్యకర్తలు బ్యూలా, జ్యోతి, పద్మ, మనో రంజితం, షాహినా, దీవెన కుమారి పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - సంతమాగులూరు

సంతమాగులూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడి ఆయా పోస్టుల నియామం కొరకు అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి ఈనెల 25నుండి జూలై 7వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సిడిపిఓ డి సుధ తెలిపారు. కొండాయపాలెం, కొణిదెన తూర్పు బజార్, అడవిపాలెం మెయిన్ సెంటర్ ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన వారైన వివాహిత మహిళలు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని అన్నారు.

రేపల్లె : అంగన్వాడీ కార్యకర్త, ఆయాల పోస్టుల భర్తీ కొరకు గురువారం నోటిఫికేషన్ జారీ చేసినట్లు సిడిపిఒ ఎం సుచిత్ర తెలిపారు. జూలై 5లోగా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఒక కార్యకర్త, ఐదు ఆయా పోస్టులు ఖాళీ ఉన్నట్లు తెలిపారు. ధరకాస్తు చేసుకోవాలని కోరారు.

వేమూరు : అమర్తలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోలో ఖాళీగా ఉన్న అంగన్వాడి సహాయకుల పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రాజెక్టు సిడిపిఓ ఎ లక్ష్మీదేవి తెలిపారు. చావలి, పెరవల్లిపాలెం, పెరవలి, జంపల్లి, భట్టిప్రోలు, అమృతలూరు మండలం యడవూరు, మోపర్రు, కొల్లూరు మండలం క్రాప, దోనేపూడి, కొల్లూరు, చుండూరు మండలం యడ్లపల్లి, వలివేరు, తొట్టెంపూడిలో ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. 21 నుండి 35ఏళ్లలోపు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసువచ్చని తెలిపారు. పూర్తి వివరాలకోసం కార్యాలయం పని వేళల్లో సంప్రదించి తెలుసుకోవాలని సూచించారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వెంకట మురళి

'రెడ్ క్రాస్' సేవలను విస్తరింపజేయాలి

బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలో రెడ్‌క్రాస్ సంస్థ సేవలను విస్తరింపజేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకట మురళి పిలుపు నిచ్చారు. కలెక్టరేట్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ అవార్డుల ప్రదానోత్సవ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెడ్ క్రాస్ సేవలు వెలకట్ట లేనివన్నారు. రెడ్ క్రాస్ సభ్యత్వం నమోదులో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లాకు మంచి గుర్తింపు వచ్చిందన్నారు. గవర్నర్ చేతుల మీదుగా రెడ్ క్రాస్ బెస్ట్ అవార్డు అందుకోవటం గర్వంగా ఉందన్నారు.రెడ్ క్రాస్ సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా ప్రథమస్థానం నిలిచినట్లు తెలిపారు. కష్ణానది వరదల సమయంలో వరద బాధితులకు రెడ్ క్రాస్ బందం అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రపంచంలోనే రెడ్ క్రాస్ మంచి స్వచ్ఛంద సంస్థ అని తెలిపారు. విపత్తులు, అత్యవసర సమయాల్లో రెడ్ క్రాస్ సేవలు అభినందనీయమన్నారు. సభ్యత్వాల నమోదులో ముఖ్య పాత్ర పోషించిన అధికారులకు జిల్లా కలెక్టర్ వెంకట మురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ ,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షుడు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

9న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి

మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలనీ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కె.సుబ్బరాయుడు అధ్యక్షతన ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ప్రకాశం జిల్లా విస్తత సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మూడోసారి అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం బ్రిటిష్ కాలంలో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా12 గంటల పని విధానాన్ని అమలు చేయటానికి ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు. కేంద్రం కార్పొరేట్ శక్తులకు లొంగి దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు ఆరోపించారు బ్రిటిష్ కాలం నుంచి అమలు అవుతున్న చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చేందుకు, మహిళను భద్రత లేకుండా చేసేందుకు, రైతులకు,వ్యవసాయ కార్మికులకు కనీస చట్టాలు అమలు చేయకుండా చర్యలు ప్రారంభించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లో నడుస్తుందన్నారు. గత క్యాబినెట్ సమావేశంలో 10 గంటల పని దినాల అమలుకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కార్మిక వర్గ వ్యతిరేక ప్రభుత్వమని తేలిపోయిందన్నారు. ఏడాది కాలంలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయకుండా చేపట్టిన చర్యలే అందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో 17 రోజుల సమ్మె సందర్భంగా కార్మికులకు అనేక హామీలు ఇచ్చిం దన్నారు. రాతపూర్వకంగా అగ్రిమెంట్ చేసుకున్నట్లు గుర్తు చేశారు. టిడిపి అధికారం లోకి వచ్చిన అనంతరం ఆ హామీలు నెరవేరుస్తామని ఇచ్చిన హామీ ఏడాది అయినా అమలు కాలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత కార్మికులపై పని భారం విపరీతంగా మోపారన్నారు. కార్మికులకు కనీస సౌకర్యాలు అమలు చేయటం లేదన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కోసం జులై 9న ప్రకాశం జిల్లాలోని మున్సిపల్ కార్మికులందరూ సమ్మెకు సన్నద్ధమవుతున్నారని తెలిపారు. సమస్యలు పరిష్కారం చేయకుంటే జులై 9 తర్వాత జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులందరూ మరో పోరాటానిక సన్నద్ధమవుతారని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో యూని యన్ జిల్లా నాయకులు కె. పద్మ, టి.విజయమ్మ, అనిత, పి .కోటేశ్వరరావు, ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చీకటి శ్రీనివాసరావు

కలెక్టర్ తమీమ్ అన్సారియాకు అభినందనలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం కలెక్టర్గా ఎతమీమ్ అన్సారియా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సంద ర్భంగా ఎన్‌జిఒ జిల్లా నేతలు అభినందనలు తెలిపారు. కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ తమీమ్ అన్సారియాను ఎన్‌జిఒ జిల్లా నాయకులు గురువారం సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.శరత్ బాబు, కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాను అభివద్ధి పథంలో నడిపిస్తూ ప్రజానీకానికి నిత్యం సేవ చేయాలని పరితపించే వ్యక్తి కలెక్టర్ తమీమ్ అన్సారియా అని కొనియాడారు. . ఈ కార్యక్రమంలో ఎన్‌జిఒ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి మంజేష్, జిల్లా ఉపాధ్యక్షుడు పి రామాంజనే యులు, సంయుక్త కార్యదర్శి షేక్ మోమిన్, రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ పి.మాధవి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కె. కోటేశ్వరమ్మ, ఒంగోలు పట్టణ ఉపాధ్యక్షుడు షేక్ కరీముల్లా, వి.హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ అన్సారియాకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎన్‌జిఒ నేతలు

30 నుంచి పాలిటెక్నిక్ వెబ్ ఆప్షన్లు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ : 2025- 2026 విద్యాసంవత్సరానికి పాలిటెక్నిక్ కళాశాల ప్రవేశానికి ఈ నెల 30 నుంచి వెబ్ ఆప్షన్ల ప్రక్రియ మొదలవుతుందని జిల్లా కన్వీనర్, మరియు దామచర్ల ఆంజనేయులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పివిఎల్ఎన్.శివప్రసాద్ గురువారం తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ ఈ నెల 28 వరకూ కొనసాగనున్నందున, మరియు కొన్ని సాంకేతిక కారణాలు తలెత్తినందున 25 నుంచి ప్రారంభం కావాల్సిన వెబ్ ఆప్షన్ ప్రక్రియ 30 కి వాయిదా పడిందన్నారు. ఈనెల 30 న, జులై 1న 1వ ర్యాంకు నుంచి 50 వేలవరకు, జులై 3,4 తేదీల్లో 50,001 నుంచి 90 వేల వరకు, జులై 4,5 తేదీల్లో 90,001 నుంచి చివరి ర్యాంకు వరకు వెబ్ ఆప్షన్లు పెట్టుకోవచ్చని తెలిపారు. జులై 6 న ఆప్షన్లు మార్చు కోవచ్చుని, 8న సీట్లు అలాట్‌మెంట్ ప్రకటిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ మార్పులు విద్యార్థులు, వారి తల్లి దండ్రులు గుర్తించాలని సూచించారు.

'పి4' ప్రత్యేక మార్గదర్శిగా కలెక్టర్ అన్సారియా

- వెట్టిచాకిరీ బాధితులను దత్తత తీసుకోవాలని నిర్ణయం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పి-4 కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేయడంలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ప్రత్యేక 'మార్గదర్శి'గా నిలిచారు. వెట్టి చాకిరీ నుంచి విముక్తి పొందిన కుటుంబాలను తాను దత్తత తీసుకొని ఈ పథకంలో వారికి 'మార్గదర్శి'గా ఉండాలని నిర్ణయించారు. మార్గదర్శిగా ఉండటం, మార్గదర్శకులను గుర్తించడంలోనూ తీసుకోవాల్సిన చర్యలపై ప్రకాశం భవనం నుంచి మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, ఒంగోలు ఆర్‌డిఒ కె.లక్ష్మీ ప్రసన్న, కనిగిరి ఆర్‌డిఒ కేశవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ గురువారం ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 74 వేలకుపైగా బంగారు కుటుంబాలను ప్రాథమికంగా గుర్తించామన్నారు. వీరికి కావాల్సిన అవసరాలను గుర్తించడంతోపాటు వాటిని సమకూర్చి ఆయా కుటుంబాలకు అండగా ఉండే మార్గదర్శకులను కూడా త్వరగా గుర్తించాలన్నారు. సంబంధిత వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన వెబ్ సైట్ లో పొందుపరచాలన్నారు. సహాయం చేసేందుకు ముందుకు వచ్చే ఎన్‌ఆర్‌ఐలు ఇతర ప్రైవేటు వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలను గుర్తించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు హోదాతో సంబంధం లేకుండా ఆసక్తి ఉన్న అందరూ బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని ఆమె చెప్పారు. సదరు ఉద్యోగి / అధికారి బదిలీ అయినప్పటికీ ఆ హోదాలోకి వచ్చినవారు ఆయా కుటుంబాల యోగక్షేమాలను పర్యవేక్షించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 15లోపు గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. ఈ ప్రక్రియ వేగవంతం అయ్యేలా ప్రతి వారం సమీక్షిస్తానని కలెక్టర్ ప్రకటించారు. ఈ వెబ్ సైట్‌లో బంగారు కుటుంబం, మార్గదర్శకుల వివరాలను ఏవిధంగా నమోదు చేయాలో జడ్‌పి సిఇఒ బి.చిరంజీవి అధికారులకు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఒ బి. చినఓబులేసు, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, డిఎం,హెచ్ఒ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ శ్రీనివాస నాయక్, డిఎస్ఒ పద్మశ్రీ, ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ జగన్నాథరావు, ఎస్‌సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్, డిఆర్‌డిఎ పీడీ నారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ బాల శంకరరావు, జిల్లా బీసీ సక్షేమ అధికారి నిర్మల జ్యోతి, గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఎస్ఇ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా

పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి : ఎస్‌పి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని ఎస్‌పి దామోదర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలతో నెలవారీ నేర సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి పోలీస్ స్టేషన్ల వారీగా గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల నమోదు, నిందితుల అరెస్టు, విచారణ, ఛార్జీషీటు దాఖలు, పెండింగ్ కేసుల గురించి పోలీస్ అధికారులను ఆరా తీశారు. నేర నియంత్రణ, నేరాల ఛేదించుట, అసాంఘిక కార్యకలాపాల కట్టడి మరియు శాంతి భద్రతలకు పరిరక్షణకు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ ప్రాపర్టీ నేరాల కట్టడి, నిందితుల గుర్తింపు, రికవరీకు ప్రత్యేక బందాలు ఏర్పాటు చేసి, రికవరీ శాతం పెంచాలన్నారు. మహిళలు/చిన్నారులపై జరుగుతున్న నేరాల కట్టడికి ప్రతి ఒక్క పోలీస్ అధికారి కషి చేయాలన్నారు. మిస్సింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసు కోవాలన్నారు. నేరాల నియంత్రణపై ప్రత్యేక కార్యచరణతో ప్రణాళికా బద్ధమైన చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్‌పై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ చేస్తూ, నైట్ బీట్స్ బలోపేతం చేసి తనిఖీలు నిర్వహించాలన్నారు. చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి కట్టడి చేయాలని తెలిపారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా, విక్రయించే వారిపై చర్యలు తీసు కోవాలన్నారు. . ఈ సమావేశంలో డిఎస్‌పిలు లక్ష్మీనారాయణ, నాగరాజు, రమణ కుమార్, డిసిఆర్‌బి సిఐ దేవప్రభాకర్, ఐటి కోర్ ఇన్‌స్పెక్టర్ వి.సూర్యనారాయణ, ఎస్సీ/ఎస్టీ సెల్ ఇన్‌స్పెక్టర్ దుర్గ ప్రసాద్, సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌పి దామోదర్